# అవతారపురుషుడు

- సి. ఉమాదేవి

'గురువుగారు వస్తున్నారట... ఆ... ఆ... వస్తున్నారు' ఒకపక్క ఆరాలు, మరోపక్క గుసగుసలు. వేచి ఉన్న భక్తుల సందడే సందడి.

'అందరూ నిశ్శబ్దంగా కూర్చోవాలి' శిష్యుడి మాటలతో కష్టసుఖాలు కలబోసుకుంటున్న వారంతా ఒక్కసారిగా మౌనం దాల్చారు. నిశ్శబ్దం మౌనాన్ని శాసిస్తున్నట్లుగా ఉంది. చిన్నపిల్లలు, తల్లులు వేసిన మొట్టికాయలతో కిక్కురుమనడంలేదు.


అందరి కళ్లు ఆసక్తిగా గుమ్మం వైపే చూస్తున్నాయి.

చిరునవ్వులు చిందిస్తూ, గురువు శిష్యగణాన్ని వెంటేసుకుని జయజయ ధ్వానాల మధ్య కోలాహలంగా ప్రవేశించాడు.

'నిశ్శబ్దాన్ని గురువుగారు పాటించక్కర్లేదా?' ఓ కుర్రాడు చిన్నగా గొణిగాడు. అతని తల్లి కామాక్షమ్మ 'ఊరుకో' అన్నట్లు చిన్నగా తొడపాశం పెట్టింది.

'మన ఊరిలో వెలసిన దేవుడి ముందున్నారు మీరు. మిమ్మల్ని ఇన్నాళ్ళూ పట్టి పీడిస్తున్న కష్టాలూ, జబ్బులూ పటాపంచలై మీకు సర్వసుఖాలు ప్రాప్తిస్తాయి. మీ కోరికలు తలచుకుని పూజించండి. మీ దక్షిణలు సమర్పించు'కోండి' అంటూ నగిషీలు చెక్కిన తళతళ లాడుతున్న ఇత్తడి పళ్ళెన్ని భక్తుల ముందుంచాడు శిష్యుడు. భక్తులందరూ పరమానంద భరితులయ్యారు. వారిలో కామాక్షమ్మ కూడా ఒకతె. గురువుగారి దర్శనమే కాక పాదపూజ కవకాశం దొరకడం అందరూ అదృష్టంగా భావించి తహతహలాడసాగారు. తహతహ తొక్కిసలాటగా మారింది. శిష్యుడొకడు అందరినీ క్యూలో పెడుతున్నాడు. 'క్యూ' ఆకలి తీరని కరువులా పెరుగుతూనే ఉంది. పళ్ళెం, బరువు మాటున ఊపిరందక మోక్షం కోసం చూస్తోంది. అది గ్రహించిన శిష్యుడు దాని బరువును జోలె కప్పజెప్పాడు.

వచ్చిన వారందరికీ అరటిపండు మధ్యకు తుంచి కాస్త విభూతి పెట్టి మింగిస్తున్నాడు మరో శిష్యుడు. తనకై వచ్చిన జన సందోహాన్నీ, వారి పూజలను అరమోడ్పు కన్నులతో అనుగ్రహిస్తున్నాడు గురువు. పళ్ళెం వంక చూసీ చూడనట్లు చూడగానే అర్థమయింది. 'ఆదాయం సరిపడా అనుగ్రహించింది ఈ రోజు' అనుకున్నాడు.



ఆ రోజుకు కూర్చుని కూర్చుని వెన్నెముక నొప్పిగా ఉందనుకున్నాడు.

'కర్పూర హారతి కానివ్వండి' అన్నాడు. అంతే! ఎక్కడి పూజలక్కడ నిలిచిపోయాయి.

'గురువుగారు విశ్రాంతి మందిరానికి వెళ్తారు. మళ్ళీ రేపు ఇదే సమయంలో పూజలు కొనసాగిస్తాం. గురువుగారికి 'జై' పలకండి'

జయజయ ధ్వానాలు మరోమారు మోగాయి.

'గురువు అలిసిపోయాడా? విశ్రాంతి అంటున్నాడేం దేవుడు?' తల్లి గిల్లినది మరచిపోయి మళ్ళీ సణుగుతున్నాడు కామాక్షమ్మ కొడుకు రవి. పదవ తరగతి పాసయ్యాక అభిప్రాయాలు అప్పుడప్పుడే ఏర్పడుతున్నాయి.

★ ★ ★

ఆ రాత్రే రవికి చలిజ్వరం, తలనొప్పి. ఇప్పుడు తల్లి సణుగుడు మొదలైంది.

'ఒరే రవీ! నీకిప్పటికైనా అర్థమయిందా? గురువుగారు ఈ ఊరి వారందరికీ పిలిస్తే పలికే దేవుడు. పెద్దంతరం చిన్నంతరం లేకుండా ఆ గొణుగుడేమిటి? ఆయన శపించే వుంటాడు. అందుకే చూడు ఎలా వణుకుతున్నావో?' కొడుకు జ్వర తీవ్రతపై ఆతృత పెరిగేకన్నా గురువు శక్తి సామర్థ్యాలపై ఆమెకు నమ్మకం పెరగసాగింది.

'అబ్బ ఇక చాలమ్మా. ఊరంతా జ్వరాలయితే శాపమేంటి? వరాలేంటి?' తల్లి మాటలకు విసుక్కున్నాడు రవి.

ఒళ్ళు నొప్పులతో, చలితో మొదలైన జ్వరం రెండ్రోజులైనా ఉధృతి తగ్గలేదు.

'ఇక లాభం లేదు. గురువుగారి దగ్గర విభూతి తీసుకురావాల్సిందే' కామాక్షమ్మ

అల్టిమేటం పాస్ చేసింది.

'నేను రానుగాక రాను' ఖరాఖండిగా చెప్పేశాడు రవి.

'వాడినంత బలవంతపెట్టకు. పైగా జ్వరం ఎక్కువగా ఉంది. వాడిని వదిలెయ్యి కామాక్షీ' కామాక్షమ్మకు భర్త చిన్నగా నచ్చజెప్పబోయాడు.

కామాక్షమ్మకు కాలూ చేయీ ఆడ్డంలేదు.

'మన ఊరిలో వెలసిన దేవుడి ముందున్నారు మీరు. మిమ్మల్ని ఇన్నాళ్ళూ పట్టి పీడిస్తున్న కష్టాలూ, జబ్బులూ పటాపంచలై మీకు సర్వసుఖాలు ప్రాప్తిస్తాయి. మీ కోరికలు తలచుకుని పూజించండి. మీ దక్షిణలు సమర్పించుకోండి' అంటూ నగిషీలు చెక్కిన తళతళ లాడుతున్న ఇత్తడి పళ్ళెన్ని భక్తుల ముందుంచాడు శిష్యుడు. భక్తులందరూ పరమానంద భరితులయ్యారు. వారిలో కామాక్షమ్మ కూడా ఒకతె. గురువుగారి దర్శనమే కాక పాదపూజ కవకాశం దొరకడం అందరూ అదృష్టంగా భావించి తహతహలాడసాగారు. తహతహ తొక్కిసలాటగా మారింది. శిష్యుడొకడు అందరినీ క్యూలో పెడుతున్నాడు. 'క్యూ' ఆకలి తీరని కరువులా పెరుగుతూనే ఉంది. పళ్ళెం, బరువు మాటున ఊపిరందక మోక్షం కోసం చూస్తోంది. అది గ్రహించిన శిష్యుడు దాని బరువును జోలె కప్పజెప్పాడు.

'ఏమయితే అదవుతుంది' అనుకుని రిక్షా మాట్లాడుకుని గురువుగారి దగ్గరకు బయలుదేరింది. దారిలో రిక్షా ఆపించి పూలు పళ్ళు కొంది. గురువుగారి ఆశ్రమంలో సందడే లేదు. అంతా నిశ్శబ్దంగా, శూన్యంగా ఉంది. కామాక్షమ్మకు దిగులేసింది. 'బిడ్డకు జ్వరమెక్కువగా ఉంది. ఏం చేయాలి' అన్న తపన పెరగసాగింది.

ఆమె అదృష్టం కొద్దీ గురువుగారి ఇష్ట శిష్యుడు పండ్లు పట్టుకుని బయట నుండి వస్తున్నాడు. అప్పుడే బజారు నుండి వస్తున్నట్టున్నాడు.

'అయ్యో. గురువుగారికి నైవేద్యం నేనూ కొనుక్కొచ్చాను. ఇదిగో' అంటూ అరటి పండ్లు, కమలాపండ్లు అందించి,

'అయ్యా... గురువుగారిని చూడాలి' అని ఆతృతగా అడిగింది.

'లేదమ్మా ఈ రోజు దర్శనమివ్వరు' శిష్యుడు పండ్లందుకుని లోపలకు వెళ్ళిపోబోయాడు.

'బాబూ! నా బాధ నర్థం చేసుకో. కుర్రాడు మూసిన కన్ను తెరవడంలేదు. ఒకటే చలి జ్వరం. స్వామిగారిని చూస్తే చాలు చెడు విరుగుడయిపోతుంది'

జలగలా పట్టుకున్న కామాక్షమ్మను చూస్తే శిష్యుడికి గొంతులో తడి మింగుడు పడటంలేదు. ఉపాయం ఆలోచించాడు.

'అయితే ఆగండి. గురువుగారు జ్వరాలకిచ్చే విభూతి సిద్ధంగా ఉంది. గురువుగారు పూజలో ఉన్నారు. ఎవరినీ చూడరు' అంటూ విభూతిని పొట్లం కట్టి కామాక్షమ్మ కందించాడు.

గురువును చూడలేక పోయానన్న దిగులు కలిగినా, విభూతి దొరికిందన్న సంతోషంతో కామాక్షమ్మ పొట్లాన్ని భక్తితో కళ్ళకద్దుకుంది. అప్పటికే రిక్షావాడు నాలుగుసార్లు కేకేశాడు. 'త్వరగా రమ్మంటూ' ఆనందంగా రిక్షా ఎక్కి త్వరగా పోనివ్వమంది. భర్త, కొడుకును ఎక్కించుకుని మరో రిక్షాలో ఎదురు వస్తున్నాడు. రిక్షా నుండి గబగబా దిగి,

'నాకు తెలుసు మీరు వస్తారని, ఇదిగో విభూతి' ఆతృతగా అందించింది.

'నువ్వుండు కామాక్షీ. వీడికి వాంతులు కూడా అవుతున్నాయి. డాక్టర్ దగ్గరకు బయలుదేరాను. నువ్వు కూడా రా' అని డాక్టర్ ఇంటి వైపు రిక్షాను తిప్పమన్నారు. వారి వంకే చోద్యంగా చూసింది కామాక్షమ్మ.

'ఏమిటో చాదస్తం. దేవుడిలాంటి గురువుగారిని నమ్మరు' చెంపలేసుకుని విధిలేక తన రిక్షాను వారి వెంట పోనివ్వమంది.

'రవీ జాగ్రత్తగా దిగు' కొడుక్కు చేయందించి నడిపించుకుని వెళ్ళింది కామాక్షమ్మ.


'ఇక్కడ బెంచీ మీద పడుకోబెట్టండి' థర్మామీటరుతో వచ్చింది నర్సు.

కొడుకు నుదురు పట్టి చూసింది కామాక్షమ్మ. వేడి సెగలు వేళ్ళు చురుక్కుమన్నాయి.

'డాక్టరు గదిలో పేషెంటు ఎంత సేపటికి బయటకు రాడు. లోపల ఎవరున్నారో ఏమో?' సీన్ మారిపోగానే గురువు మాట మరచిపోయి డాక్టర్ కోసం వేచి చూస్తోంది కామాక్షమ్మ. మాటి మాటికి గదిలోకి తొంగి చూడ ప్రయత్నిస్తోంది.

'అరె... వీళ్ళనెక్కడో చూశాను. ఆ... ఆ... గురువుగారి శిష్యులు. పాపం! ఎవరినో నడిపించుకుని వస్తున్నారు... ఎవరో ఏమిటీ? గురువుగారే! ఏమైంది అలా వడలిపోయారు...' కామాక్షమ్మ విస్తుపోయి చూస్తోంది. భక్తురాలు కనపడగానే గురువుగారు మరింత వడలిపోయి వంగిపోయారు.★

'అయ్యో. గురువుగారికి నైవేద్యం నేనూ కొనుక్కొచ్చాను. ఇదిగో' అంటూ అరటి పండ్లు, కమలా పండ్లు అందించి,
'అయ్యా... గురువుగారిని చూడాలి' అని ఆతృతగా అడిగింది.
'లేదమ్మా ఈ రోజు దర్శనమివ్వరు' శిష్యుడు పండ్లందుకుని లోపలకు వెళ్ళిపోబోయాడు.




## పుస్తక పరిచయం



చినుకులు (హైకూలు)
డా. తలతోటి పృథ్వీరాజ్
వెల. రూ. 60
ప్రతులకు: విశాలాంధ్ర బుక్ హౌస్
4-1-435
విజ్ఞాన్‌భవన్
బ్యాంక్‌స్ట్రీట్
హైదరాబాద్

లోగొంతుక (కవితా సంపుటి)



జి. వి. కృష్ణ
వెల. రూ. 20
ప్రతులకు: ఏ. వి. రెడ్డి
క్వెస్ట్ పబ్లికేషన్స్
11-112-జి-2ఏ
అబ్బాస్ నగర్
కర్నూల్

## యస్..బాస్..!

సత్యమూర్తి

